www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -111 సోమవారం 1జులై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

## తెలంగాణ ఏర్పాటులో డిఎస్‌పాత్ర ఎనలేనిది

**నిజామాబాద్ లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**డీఎస్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి**



**ప్రజావినికిడి,**హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ పిసిసి అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ పాత్ర ఎనలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబానికి డిఎస్ ఆత్మీయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన చెప్పారు. 2004లో పిసిసి అధ్యక్షుడిగా సోనియా గాంధీకి తెలంగాణ ఏర్పాటు అవసరాన్ని చెప్పారని, దీంతో కరీంనగర్‌లో సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటుకు సమ్మతించారని సిఎం తెలిపారు. ఆదివారం ఉదయం డిఎస్ భౌతికకాయానికి సిఎం రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. నిజామాబాద్‌లోని డిఎస్ నివాసానికి వెళ్లిన సిఎం రేవంత్, ఎంపి ధర్మపురి అరవింద్, కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో సిఎం రేవంత్ మాట్లాడుతూ సోనియా గాంధీతో డిఎస్‌కు ఉన్న అనుబంధం కారణంగానే తెలంగాణ కల సాకారం అయిందన్నారు. 2004, 2009లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పిసిసి అధ్యక్షుడిగా ఆయన ఎంతో కృషి చేశారని సిఎం రేవంత్ కొనియాడారు. **మిగతాది 2లో..**

# స్మార్ట్‌సిటీ గడువు పొడిగింపు..

- 2025 మార్చి 31వరకు పొడిగింపు
- గత నెల 24న కేంద్రమంత్రి ఖట్టర్‌కు వినతిపత్రం అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- వారం రోజుల వ్యవధిలో సానుకూల నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం
- వరంగల్, కరీంనగర్‌లో కొనసాగుతున్న స్మార్ట్‌సిటీ మిషన్ పనులు
- వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రం సూచన



**ప్రజావినికిడి,**హైదరాబాద్: రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు స్మార్ట్ సిటీస్ మిషన్ గడువును 2025 వరకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నెలతోనే స్మార్ట్ సిటీస్ మిషన్ గడువు ముగియనుండగా, మరో ఏడాది పాటు 2025 మార్చి 31వ తేదీ వరకు గడువును కేంద్రం పెంచింది. **మిగతాది 2లో...**

## నిరుద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి



2లో.

వారి సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీని స్తంభింపజేస్తాంమాజీ మంత్రి హరీశ్‌రావు

గాంధీ ఆసుపత్రిలో దీక్ష చేస్తున్న మోతీలాల్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, దేశపతి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

## నేడు రాష్ట్రపతి ప్రసంగంపై పార్లమెంట్‌లో చర్చ

**చర్చకు మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ శ్రీకారం** 2లో.

**నీట్ పేపర్ లీక్, అగ్నిపథ్, ద్రవ్యోల్బణంపై వాడిగా వేడిగా చర్చ సాగే సూచన**

**ప్రతిపక్షాలు నిరుద్యోగిత సమస్యను లేవదీయవచ్చు**



## విపక్ష నేత పదవి బలమైన ఆయుధం



**ప్రజావినికిడి,**దిల్లీ: విపక్ష నేత పదవి అనేది భారతీయుల్లో ప్రతి ఒక్కరికీ బలమైన ప్రజాస్వామ్య ఆయుధమని, ఆ హోదాలో పార్లమెంటులో దేశ ప్రజల వాణిని తాను వినిపిస్తానని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రజల సమస్యలను, వారికి సంబంధించిన ఇతర అంశాలను లేవనెత్తడానికి పూర్తి సామర్థ్యంతో పనిచేస్తానని పేర్కొన్నారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్న యువతతో తాను మాట్లాడుతుండడం, దానిని లోక్‌సభలో లేవనెత్తడం గురించి వీడియో దృశ్యాలను దీనికి జతచేశారు. కశ్మీర్‌లో మందుపాతర పేలి ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్ అజయ్‌సింగ్ కుటుంబ సభ్యులతో, మణిపుర్ హింసాత్మక ఘటనల బాధితులతో తాను భేటీ అయిన దృశ్యాలను కూడా జతపరిచారు.

# సమగ్ర నివేదిక సమర్పించండి

## జెన్‌కో అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం



**ప్రజావినికిడి, హైదరాబాద్:** భద్రాద్రి విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా ప్రమాదానికి లోనైన యూనిట్-1ను పునరుద్ధరించి విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించాలని స్పష్టం చేశారు. మధిరలో జెన్‌కో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

అగ్నిప్రమాదాన్ని తనిఖీ చేయడానికి సోమవారం భోపాల్ నుంచి బీహెచ్‌ఈఎల్ నిపుణుల బృందం వస్తున్నట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఆ తర్వాతే నష్టంపై పూర్తి అంచనాకు రాగలుగుతామన్నారు.

### బీటీపీఎస్‌కు రూ.25 కోట్ల నష్టం!

మణుగూరు టౌన్: భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో శనివారం రాత్రి పిడుగు పడటంతో జరిగిన అగ్ని ప్రమాదంతో రూ.20 కోట్ల నుంచి రూ.25 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలంగాణ జెన్‌కో అధికారులు అంచనాకు వచ్చారు. జెన్‌కో థర్మల్ విభాగం డైరెక్టర్ బి.లక్ష్మయ్య, సీఈ బి.రత్నాకర్... బీటీపీఎస్ సీఈ బిచ్చన్నతో కలిసి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పిడుగు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నా పిడుగుపడినట్లు సమీపంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయినట్లు గుర్తించామని తెలిపారు. ఇందుకుగల కారణాలపై విచారణ చేపడుతున్నామన్నారు. మరోవైపు 270 మెగావాట్ల ఒకటో యూనిట్‌లోని జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్, ఇతర పరికరాలు దగ్ధమవగా పునరుద్ధరించడానికి 45 నుంచి 60 రోజులు పట్టే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## రాహుల్‌జీ.. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించండి

'ఎక్స్'లో కేటీఆర్



**ప్రజావినికిడి,**హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తి కావచ్చినా.. ఇప్పటి వరకూ ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించలేదని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. రాహుల్‌నుద్దేశించి 'ఎక్స్' వేదికగా ఆదివారం కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు. "ప్రియమైన రాహుల్‌గాంధీజీ.. మీరు వ్యక్తిగతంగా నిరుద్యోగులను కలిశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పూర్తి చేస్తామని తెలంగాణ యువకులకు హామీ ఇచ్చారు.

మీ వాగ్దానాన్ని అనుసరించే తేదీలతో పాటు అన్ని ప్రముఖ వార్తాపత్రికల్లో 'ఉద్యోగ క్యాలెండర్' కూడా మీ పార్టీ ప్రచురించింది. ఇప్పటికి 7 నెలలు దాటిపోయినా..నూతన ఉద్యోగ నోటిఫికేషన్ కూడా జారీ చేయలేదు. ఎలాంటి నోటిఫికేషన్‌లు జారీ చేయకుండానే 2 లక్షల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను మీ ప్రభుత్వం ఎలా అందిస్తుంది? తెలంగాణ ప్రభుత్వంలో బాధ్యులు ఎవరూ పట్టించుకోనందున దయచేసి స్పందించండి" అని కేటీఆర్ కోరారు.

# తెలంగాణ ఏర్పాటులో డిఎస్‌పాత్ర ఎనలేనిది

**(మొదటి పేజి తరువాయి)**

విద్యార్థి నాయకుడి నుంచి అంచెలంచెలుగా ఎదిగారని, కొన్ని అనివార్య పరిస్థితుల్లో డిఎస్ పార్టీకి దూరమైనా పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో ఎదురు పడినప్పుడు సోనియాగాంధీ, ఆయన్ను ఆత్మీయంగా పలకరించేవారని సిఎం చెప్పారు. పార్టీలో లేకపోయినా డిఎస్ మనవాడు అని సోనియా గాంధీ అన్నారని, ఆ సమయంలోనే మళ్లీ పార్టీలో చేరుతానని ఆయన చెప్పారన్నారు. తాను చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా కప్పాలని మాత్రమే డిఎస్ కోరుకున్నారని అందుకే అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసినట్లు సిఎం తెలిపారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులు ఆయన ఇంటికి వెళ్లి పార్థివదేహంపై కాంగ్రెస్ జెండా కప్పారని ఆయన చివరి కోరిక నెరవేర్చామని రేవంత్ అన్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తుంచుకొని డిఎస్‌కు నివాళులు అర్పించానని సిఎం చెప్పారు.

ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వం తరపున కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.



డిఎస్ కారణంగా అనేక మంది నాయకులు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన గౌరవం పెరిగే విధంగా ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు డిఎస్‌కు నివాళులు అర్పించాలని తనకు ప్రత్యేకంగా చెప్పారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. డిఎస్ ఇంటి నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర కంఠేశ్వర్, బైపాస్ రోడ్డు మీదుగా సాగింది. బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలకు డిఎస్ అంత్యక్రియలు జరిగాయి.

# స్మార్ట్‌సిటీ గడువు పొడిగింపు..

**(మొదటి పేజి తరువాయి)**

ఈ నెల 24వ తేదీన ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రితో ఈ విషయమై భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే గడువు పెంచాలని సిఎం రేవంత్ కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా కేంద్రం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ సిటీ పనులు

ప్రస్తుతం రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ సిటీస్ మిషన్ పనులు కొనసాగుతున్నాయి. వరంగల్‌లో ఇప్పటివరకు 45 పనులు పూర్తి కాగా, రూ.518 కోట్లతో మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్‌లో 25 పనులు పూర్తి కాగా, మరో రూ.287 కోట్లకు సంబంధించిన 22 పనులు కొనసాగుతున్నాయి. స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం కోరారు. సిఎం విజ్ఞప్తికి స్పందించినకేంద్రం స్మార్ట్ సిటీ మిషన్‌ను 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని, కొత్త పనుల మంజూరు ఉండదని ఈ లేఖలో కేంద్రం స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేస్తామని కేంద్రం తెలిపింది. వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని కేంద్రం సూచించింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని ఈ లేఖలో కేంద్రం స్పష్టం చేసింది.స్మార్ట్ సిటీస్ మిషన్ పథకం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2015 జూన్ 25న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మిషన్ అమలు బాధ్యతను కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. స్మార్ట్ సిటీస్ మిషన్ ప్రాజెక్టులో భాగంగా మొట్టమొదటగా వంద నగరాలను ఎంపిక చేశారు. ఈ వంద నగరాలను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎన్నుకున్నారు. ప్రధాన మౌలిక సదుపాయాలు, స్వచ్ఛమైన, స్థిరమైన పర్యావరణం, అధిక నాణ్యత గల జీవనాన్ని అందించే నగరాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టారు. ఇప్పటికీ విజయవంతం అవుతోంది.

# నేడు రాష్ట్రపతి ప్రసంగంపై పార్లమెంట్‌లో చర్చ

**న్యూఢిల్లీ :ప్రజావినికిడి:**

పార్లమెంట్ ఉభయ సభలు సోమవారం తిరిగి సమావేశమైనప్పుడు నీట్ పేపర్ లీక్, అగ్నిపథ్, ద్రవ్యోల్బణం వంటి వివిధ అంశాలపై వాడిగా వేడిగా చర్చలు సాగే అవకాశం ఉంది. ప్రశ్న పత్రం లీక్ వ్యవహారంతో పాటు నిరుద్యోగిత గురించి కూడా ప్రతిపక్షాలు ప్రస్తావించవచ్చు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో చర్చను బిజెపి సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రారంభించనున్నారు.బిజెపి ప్రముఖురాలు దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె, మొదటిసారి లోక్‌సభ సభ్యురాలు బాన్సురి స్వరాజ్ ఆ తీర్మానాన్ని సమర్థిస్తారు. ధన్యవాదాల తీర్మానంపై చర్చకు లోక్‌సభ 16 గంటలు కేటాయించింది. ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం చర్చకు సమాధానం ఇస్తారు, రాజ్యసభలో తీర్మానంపై చర్చకు 21 గంటలు ప్రత్యేకించారు. ప్రధాని బుధవారం చర్చకు సమాధానం ఇస్తారు. నీట్ వివాదంపై నిరసనలతో పార్లమెంట్ దద్దరిల్లిపోయింది. ఎన్‌టిఎ మే 5న నీట్ యుజిని నిర్వహించగా, సుమారు 24 లక్షల మంది హాజరయ్యారు. ఆ ఫలితాలను జూన్ 4న ప్రకటించారు.ఆ తరువాత బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్న పత్రం లీక్‌లు, ఇతర అవకతవకల ఆరోపణలు వెల్లువెత్తాయి. బిజెపి సభ్యుడు సుధాంశు త్రివేది రాజ్యసభలో చర్చను ప్రారంభిస్తూ, మోడీని 'అతుల్నియా' (సాటిలేని) నేతగా అభివర్ణించారు. దేశాన్ని వేధిస్తున్న సమస్యల పట్ల మోడీ వ్యవహరిస్తున్న తీరుకు, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అనుసరించిన విధానానికి మధ్య ఎంతో అంతరం ఉందని త్రివేది పేర్కొన్నారు, బిజెపి సభ్యురాలు కవితా పాటిదార్ తీర్మానాన్ని సమర్థించారు. మరి తొమ్మిది మంది సభ్యులు ఇంత వరకు చర్చలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను లోక్‌సభ శుక్రవారం చేపట్టనున్న తరుణంలో ప్రతిపక్ష ఇండియా కూటమి నీట్ సమస్యపై ప్రత్యేక చర్చ కోరుతూ సభ వాయిదా పడేలా చేశారు.రాజ్యసభలో చర్చ సమయంలో తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తమయ్యాయి. నీట్ వివాదంపై చర్చను ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తోటి సభ్యులతో కలసి సభాధ్యక్షుని వేదికను చుట్టుముట్టారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కాంగ్రెస్ సభ్యురాలు ఫూలో దేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ అధిక రక్త పోటు కారణంగా స్పృహ తప్పి పడిపోగా ఆమెను రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి హుటాహుటిని తరలించారు. సభ కార్యక్రమాలను వాయిదా వేయనందుకు ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు దుయ్యబట్టాయి. రాజ్యసభ సభ్యురాలి ఆరోగ్యం పట్ల ఆందోళన లేకపోయిందని ప్రతిపక్షాలు విమర్శించాయి.

# నిరుద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

సికింద్రాబాద్,:

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, వారితో చర్చలు జరిపి న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వచ్చే సమావేశాల్లో వారి తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అసెంబ్లీని స్తంభింపజేస్తామని చెప్పారు. నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం గాంధీ ఆసుపత్రిలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ నిరుద్యోగ జేఏసీ నేత మోతీలాల్‌నాయక్‌ను హరీశ్‌రావు ఆదివారం పరామర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఏడు రోజులుగా దీక్ష చేస్తున్న మోతీలాల్ ఆరోగ్యం క్షీణిస్తోందని, ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిరుద్యోగుల హక్కుల విషయంలో తెజస అధ్యక్షుడు కోదండరాం పూర్తి బాధ్యత తీసుకుని, పరిష్కరించేలా ముందుకురావాలని సూచించారు. "నిరుద్యోగ యువతకు భారాస అండగా ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునేవరకు వారి తరఫున పోరాడుతుంది.ఈ అంశాలను ఎక్స్‌లో రాహుల్‌గాంధీకి ట్యాగ్‌చేస్తూ నిరసన వ్యక్తంచేసినా పట్టించుకోవడం లేదు. అశోక్‌నగర్‌లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి అమలుచేసేలా రాహుల్‌గాంధీ చొరవ చూపాలి. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఇచ్చిన హామీ మేరకు 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలి.అధికారంలోకి వస్తే జీవో 46ను రద్దు చేస్తామని మాటిచ్చారు. ఆ జీవో ద్వారా ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలి. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతిని చెల్లిస్తామన్న హామీ మేరకు ఇప్పటివరకు బకాయిపడిన వాటితో కలిపి వెంటనే చెల్లించాలి. ప్రభుత్వం చొరవ చూపకుంటే నిరుద్యోగుల తరఫున మరో పోరాటానికి భారాస సిద్ధమవుతుంది" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, భారాస నాయకులు దేశపతి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు మోతీలాల్‌ను పరామర్శించారు.

# వెంకయ్య నాయుడిపై పుస్తకాలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయి : ప్రధాని మోదీ

**ప్రజావినికిడి,** హైదరాబాద్:

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గ్రామీణం ప్రాంతం నుంచి ఉన్నత స్థానానికి ఎదిగారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. నేడు వెంకయ్యనాయుడి పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవిత ప్రస్థానంపై రూపొందించిన మూడు పుస్తకాలను వర్చువల్‌గా ప్రధాని విడుదల చేశారు. దీనికి సంబంధించి హైదరాబాద్ గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. 'సేవలో వెంకయ్యనాయుడు జీవితం', '13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు లక్ష్యం, సందేశం', 'మహానేత వెంకయ్యనాయుడు జీవితం, ప్రయాణం' అనే పుస్తకాలను మోదీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. వెంకయ్య జీవితంపై పుస్తకాలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఇవి దేశ ప్రజలకు మార్గనిర్దేశం



చేస్తాయని చెప్పారు. "వెంకయ్యనాయుడితో సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం నాకు దక్కింది. వేలాది కార్యకర్తలు ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నారు. అత్యయిక పరిస్థితి వేళ ఆయన పోరాడారు. 17 నెలల జైలు జీవితం గడిపారు. గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖలో వెంకయ్యనాయుడు తనదైన ముద్ర వేశారు. స్వచ్ఛభారత్, అమృత్ యోజన వంటి ఎన్నో పథకాలు సమర్థంగా అమలు చేశారు. ఆయన వాగ్ధాటి ముందు ఎవరూ నిలవలేరు" అని మోదీ కొనియాడారు.

# కాంగ్రెస్ తీరుతో సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు బంద్

## : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**ప్రజావినికిడి,** హైదరాబాద్:



విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యుత్ బిల్లుల వసూలును ప్రయివేటు కంపెనీలకు అప్పగించే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయాలు తీసుకోబోతుందన్నారు. విద్యుత్ బిల్లుల వసూలును ఆదానీకి అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రయివేటు వ్యక్తుల చేతికి విద్యుత్ బిల్లులు వసూలు పైలెట్ ప్రాజెక్టుగా ఉన్న పాతబస్తీకే పరిమితం కాదన్నారు. రాష్ట్రం మొత్తం విద్యుత్ బిల్లుల వసూలు ప్రయివేటు చేతిలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు ఇక రాష్ట్రంలో ఉండదన్నారు. విద్యుత్ మోటార్లకు మీటర్లు పెడతారన్నారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చినా విద్యుత్ రంగాన్ని ప్రయివేటు వ్యక్తులకు అప్పచెప్పడాన్ని కేసీఆర్ అంగీకరించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం, మోడీ కనుసన్నల్లో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మోడీ, అదానీ విధానాలను తెలంగాణలో రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ సంస్థ ప్రజల ఆస్తి దీన్ని ప్రయివేటు వ్యక్తులకు అప్పచెప్తున్నారన్నారు. ఓల్డ్ సిటీలో 45 శాతం మాత్రమే కరెంటు బిల్లులు వసూలు అవుతున్నాయని, అందుకే ప్రయివేటు వ్యక్తులకు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు.. ఇది ఓల్డ్ సిటీ ప్రజలను అవమానించే విధంగా ఉన్నాయన్నారు. సింగరేణి బొగ్గు గనులను వేలం వేస్తుంటే డిప్యూటీ సీఎం భట్టి వేలంలో పాల్గొన్నారని, శ్రావణ్ పల్లి బొగ్గు గనిని వేలం నుండి ఎందుకు తీసివేయించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ వేలంలో పాల్గొనలేదని స్పష్టం చేశారు. సింగరేణి బొగ్గు గనులను లీజుకు తీసుకున్న కంపెనీలను తాము అనుమతించమని బీఆర్ఎస్ ఇప్పటికే అభిప్రాయం చెప్పిందని వెల్లడించారు. విద్యుత్ బిల్లుల వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. విద్యుత్ ఉద్యోగుల పాత్ర నామమాత్రంగా మారే అవకాశం ఉందన్నారు. ప్రయివేటు వాళ్లకు అప్పగిస్తే విద్యుత్ వ్యవస్థ నాశనం అవుతుందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, ఓల్డ్ సిటీలో ఆ లోపు కరెంటు బిల్లు వచ్చే కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఇప్పటి వరకు విద్యుత్ శాఖా మంత్రి మాట్లాడలేదని, దీనిపై అనుమానాలకు తావిస్తోందన్నారు.

# భారత ఆర్మీకి 30వ చీఫ్‌గా ఉపేంద్ర ద్వివేది బాధ్యతలు

**దిల్లీ:ప్రజావినికిడి:**

భారత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఆదివారం పదవీ విరమణ చేయగా..

ఆయన స్థానంలో లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికే నేవీ చీఫ్‌గా కొనసాగుతున్న అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీకి జనరల్ ఉపేంద్ర ద్వివేది సహాధ్యాయి, చిన్ననాటి మిత్రుడు కావడం విశేషం. భారత రక్షణదళాల చరిత్రలో ఇది అపూర్వమైన ఆత్మీయఘట్టం. ఇద్దరు చిన్ననాటి స్నేహితులు భారత సైన్యం, నావికాదళాలకు చీఫ్‌లుగా అత్యున్నత పదవుల్లో సారథ్య బాధ్యతలు చేపట్టారు. వీరిద్దరూ 1970ల ప్రాంతంలో మధ్యప్రదేశ్‌లోని రీవా సైనిక్ స్కూలులో 5వ తరగతి నుంచీ సహ విద్యార్థులు, మంచి స్నేహితులు. సైన్యంలో చేరాక వివిధ ప్రాంతాల్లో వేర్వేరు బాధ్యతల్లో ఉన్నప్పటికీ, ఆ స్నేహం అలాగే కొనసాగింది. దేశ రక్షణదళాల అత్యున్నత కమాండర్లుగా వీరి నియామకాలు దాదాపు




రెండు నెలల వెనుకా ముందు జరగడం గమనార్హం. అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి గత ఏప్రిల్ నెలాఖరున భారత నౌకాదళ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టి కొనసాగుతుండగా.. లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తాజాగా ఆర్మీ చీఫ్ అయ్యారు.

పాండే స్థానంలో బాధ్యతలు స్వీకరించిన లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది 1964 జులై 1న జన్మించారు. 1984 డిసెంబర్ 15న జమ్మూకశ్మీర్ రైఫిల్స్ రెజిమెంటులో చేరి, వివిధ కీలక పోస్టుల్లో పనిచేశారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘకాలం సేవలందించారు. భారతసైన్యంలో వైస్ చీఫ్‌గా ఉంటూ.. ఇప్పుడు 13 లక్షల బలమైన సైనికశక్తి గల ఆర్మీకి 30వ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి విస్తృతమైన ఆపరేషన్లు నిర్వహించిన అనుభవం జనరల్ ఉపేంద్ర ద్వివేదీకి ఉన్నట్లు భారత ఆర్మీ పేర్కొంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 1జులై 2024

## తొట్టెల ఫంక్షన్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ వాస్తవ్యులు కాలాదారి నాగేష్ మనవడు తొట్టెల ఫంక్షన్ లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు డివిజన్ అధ్యక్షుడు సాయి నేత,సింగారం మల్లేష్,లకోజి మురళీకృష్ణ,సోమేశ్, కే.రమేష్ బాబు,కోటి , జగదీష్, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తా..

### మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 కాలనీ వాసులు,నాయకులు.ఈ సందర్భంగా కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని కోరడం జరిగింది.ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3,ఫేస్ 2 నాయకులు,స్థానిక కాలనీ వాసులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్ సోదరుడి వివాహ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ( దత్తు పటేల్ - శృతి )లను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, సీనియర్ నాయకులు సింగారం మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోలింగ్ బూత్, అధ్యక్షుల సమావేశంలో కిషన్ రెడ్డి..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
భారతీయ జనతా పార్టీ అంబర్పేట్ అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ బూత్ కోఆర్డినేటర్స్, అధ్యక్షుల సమావేశం బర్కత్పురా బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి
కిషన్ రెడ్డి విచ్చేసి మార్గదర్శనం చేశారు.సమావేశంలో మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు పార్లమెంట్ ప్రభారి వీరెల్లి చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై.అమృత, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్
తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా సేవలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పలు వినతులు సమర్పించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే పెండింగ్ పనులను పూర్తి చేసుకోవడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపన చేస్తానని తెలియజేశారు.

## ప్రగతి నగర్ లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించండి..

### ప్రగతి నగర్ ప్రజాస్వామ్య వాదుల ఐక్యవేదిక సభ్యుల ఆధ్వర్యంలో మేయర్ కు వినతి పత్రం...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రగతి నగర్ ప్రజాస్వామ్య వాదుల ఐక్య వేదిక సభ్యులు.ఈ సందర్భంగా ప్రగతి నగర్ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందింస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వినర్ యాదగిరి గౌడ్,సభ్యులు ప్రసన్న కుమార్,శంకర్రెడ్డి,రామయ్య,కొండపల్లివెంకటేశ్వరరావు,నాగేశ్వరావు,జిడిఆర్ రాజు ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం

### ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు..





ప్రజావినికిడి,( కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆదివారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు ్తన్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## మల్లంపేట్ లోని 23వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిసీ రోడ్డును పరిశీలించిన ప్రజా ప్రతినిధులు..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ 23వ వార్డులోని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సహకారంతో ఇటీవల నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును స్థానిక కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్ తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ... అనంతరం వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం కాలనీ సభ్యులు ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ,నాయకులు నరసింహ,ఫాసి ఉద్దీన్, రాజు గౌడ్,ఉస్మాన్, విఠల్, మహేష్, సందీప్,శ్రీనివాస్, రాజేష్, రమేష్, మల్లేష్, శ్రీశైలం,రవి,మాదాస్ ఆదిత్య, మారుతి,భారత్, అతీఫ్,శ్రవణ్, మాన్విత్,మధు, మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని వారికి భూములను పంచాలి.

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్...




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఖమ్మం లో జరుగుతున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం లో సీపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేనివారికి భూములను పంచాలని కోరారు.ఈ సమావేశాలకు జాతీయ కార్యదర్శి కే. నారాయణ,రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యాతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని నిర్ణయించడం జరిగింది.సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్సవాలను నిర్వహించాలని,పార్టీని బలోపేతం చెయ్యాలని,ఆర్ టి సి ని బలోపేతం చెయ్యాలని, రైతు భరోసాను వెంటనే అమలు చెయ్యాలని తదితర డిమాండ్లను రాష్ట్ర సమితి సమావేశాలో డిమాండ్ చేశారు.

## మగ్దుంనగర్ లో ఏర్పాటుచేసిన రోడ్డు సూచిక బోర్డులను ప్రారంభించిన కొలుకుల జైహింద్



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్ లో ఏర్పాటు చేసిన రోడ్డు సూచిక బోర్డులను ఆదివారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూచిక బోర్డుల ను ఏర్పాటు చేయడం వలన ప్రతి ఒక్కరికి అడ్రస్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ముఖ్యంగా అంబులెన్స్ లాంటి ఎమర్జెన్సీ సర్వీసుల కే కాకుండా పోస్టల్ డిపార్ట్మెంట్ తదితర సర్వీసులకు సైతం చిరునామా వెతకడం చాలా సులభంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మగ్దు%శీ%నగర్ కమిటీ అధ్యక్షులు నిడిగొండ లక్ష్మణ్,మాజీ వార్డ్ మెంబర్,మహమూద్, శంకర్,రాయి రాజేష్ ,వినోద్ కుమార్,సత్య రాజు,సత్తిరెడ్డి,శ్రీనివాస్ ,ప్రభు, భాస్కర్,జైపాల్ రెడ్డి, శ్రీనివాస్,సునీల్ రెడ్డి ఆంజనేయులు,వినోద్ మైలారం రాజు,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## కోలన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన రాజీవ్ గృహకల్ప నల్ల పోచమ్మ శివాలయం కమిటీ సభ్యులు



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గృహకల్ప లోని నల్ల పోచమ్మ మరియు శివాలయం కమిటీ మెంబర్స్ ఆలయ ధర్మ కర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆషాడమాసంలో నిర్వహించే బోనాల పండుగ గురించి చర్చించారు.ఈ సందర్భంగా కోలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించేలా కృషి చేస్తానని పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారి దయ ఉంటే బాధలన్నీ తొలగి అన్ని సమకూరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ - పితాని శ్రీనివాసరావు,వైస్-ప్రెసిడెంట్ లక్ష్మణ్ జనరల్ సెక్రెటరీ - కుమార్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ -వరికుప్పల దశరథ్ ట్రెజరర్- వెంకటేశ్వరరావు ఆర్గనైజింగ్ సెక్రెటరీ-వివి రమణ,బిక్షపతి ,రామోజీ,బాలకృష్ణసుమతి రెడ్డి,సరిత రెడ్డి,ఉష, యం రాణి, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 12 డివిజన్ బాలాజీ హిల్స్ కు చెందిన కాలనీవాసులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి తమ కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ తమ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కరించడమే తమ ధ్యేయమని తెలియజేయడం జరిగింది. అధికారులతో మాట్లాడి ఎటువంటి సమస్యనైనా తక్షణమే పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ శాలువతోసత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీవసూలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో పర్యటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి





ప్రజావినికిడి, (చెన్నూర్):జూన్ 30,
చెన్నూర్ మండలం చెన్నూరు మున్సిపాలిటీ లోని పురపాలక వీధుల్లో మార్నింగ్ వాక్ చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ కాలని,భేతాళ వార్డుల్లో సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.పారుపల్లి ,లింగన్నపేట,ఎదులబంధం,రొయ్యలపల్లె,అల్గాం గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లోని సమస్యలు తెలుసుకున్నారు.రోడ్లు,డ్రైనేజీ,పోడు భూముల సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే తో చెప్పుకున్నారు.ఎదులబంధం గ్రామం లో 5 లక్షల తో సీసీ రోడ్డు వేస్తామని అలాగే హామీ ఇచ్చారు.రొయ్యలపల్లే డ్రైనేజ్ డ్రైనేజ్ నిర్మించి గ్రామస్తుల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు.జనగామ గ్రామ మాజీ సర్పంచ్ తల్లి గట్టు కిస్టు బాయ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పాలమూరు ప్రజల రుణం తీర్చుకోలేనిది..

### నా గెలుపుకోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు..

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం..

**మక్తల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
పాలమూరు ప్రజల రుణం తీర్చుకోలేనిది అని తన గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పాధాబివందనాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం మక్తల్ నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నూతనంగా మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్సిగా గెలుపొందిన నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ యంపిటిసిలు, కౌన్సిలర్లు, జడ్పిటిసిలు,మాజీ సర్పంచులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుదామని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మక్తల్ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ నగర్ ఫేస్ 2 లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్



ప్రజావినికిడి,(కొత్తపేట):
కాలనీ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో ప్రజల అవసరాల మేరకు నీటి వసతి కల్పించాలని స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కు కాలని వాసులు అడగగా వారు వెంటనే స్పందించి సొంత నిధులతో మంచి నీటి కనెక్షన్ ఇప్పించడం జరిగింది,అలాగే ఆదివారం రోజు కాలనీ వాసుల సమక్షంలో కార్పొరేటర్ పవన్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం కాలనీ వాసులు అందరూ కలిసి తాగు నీటి వసతి కల్పించినందుకు అలాగే కాలనీలో ఎన్నో సంవత్సరాల నుంచి సరైనటువంటి డ్రైనేజీ లైన్ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే అధికారుల వెంట పడి మరి ప్రజల సంక్షేమం కోసం నూతన డ్రైనేజీ లైన్ వేయించినందుకు కాలనీ వాసులు కార్పొరేటర్ పవన్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కాలనీలోని రోడ్డు సమస్యలను పరిశీలించారు, సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్య కూడా తీరేలా చూస్తామని కాలనీవాసులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు స్వామి,దుర్గేష్,కిషన్, రాజు లడ్డు, నాగరాజు, సత్యం,మారమ్మ, లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పార్కులో జరుగుతున్న పనులను మార్నింగ్ వాక్ సందర్భంగా కాలనీ వాసులతో కార్పొరేటర్ పవన్ కుమార్ చర్చ..

ప్రజావినికిడి,(కొత్తపేట్):



ఆదివారం రోజు తెలంగాణ పార్కులో మార్నింగ్ వాక్ సందర్భంగా కాలనీ వాసులతో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్

తెలంగాణ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కాలనీ వాసులతో చర్చించడం జరిగింది, వెంటనే హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి మరియు రెవెన్యూ అధికారులను సంప్రదించి పార్కు అభివృద్ధి త్వరగా పూర్తి అయ్యేలా చూస్తామని కాలనీ వాసులతో అన్నారు, అనంతరం శానిటైజేషన్ సూపర్వైజర్ ని పిలిపించి కాలనీ వాసులు మార్నింగ్ వాక్ చేసే వాళ్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పార్కు శుభ్రంగా వుండేలా మరియు పరిసర ప్రాంతాలలో కూడా వ్యర్ధంగా పడివున్న చెత్త అంత తీసివేయాలని శానిటైజేషన్ సూపర్వైజర్ తో అన్నారు, పార్క్ చుట్టూ స్తంభాలకు లేని చోట నూతన విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చెపిస్తామని కాలనీ వాసులతో అన్నారు, వారితో నాగేశ్వర్ సెక్రెటరీ విజయ్ భాస్కర్, లక్మి రాజం, ప్రభాకర్, మధుసూదన్ రావు, జగన్ రెడ్డి, సానిటైజేషన్ సూపర్వైజర్ చిరంజీవి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దృష్టిలో చిత్రాల నగర్ లేదు..?



**ప్రజావినికిడి, (ముషిరాబాద్):**
ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్ పరిధిలోని చిత్రాల నగర్ బస్తి అసలు ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టిలో లేదని బస్తీ వాసులు వాపోతున్నారు. ఎమ్మెల్యే డ్రైనేజీ సమస్యలపైన గానీ రోడ్డు సమస్యలపైన గానీ మరి ఏ ఇతర సమస్యల పైన గానీ ఎన్నిమార్లు విన్నవించినా స్పందించడం లేదని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బస్తి అధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ 2022లో డ్రైనేజీ, రోడ్డు పనులకు, కమ్యూనిటీ హాలు పై అంతస్తుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.కానీ ఇప్పటి వరకు ఎలాంటి కార్యక్రమాలకు నోచుకోలేదని ధ్వజమెత్తారు. మా పక్కన ఉన్న మూడు బస్తీలలో రోడ్లు,డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. కానీ దళితుల బస్తి అని చిన్న చూపు చూడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడే మా దళతులు గుర్తుకు వస్తారాని ప్రశ్నించారు. వర్షాకాలంలో వర్షం నీరు తమ ప్రాంతంలో ఎక్కడికక్కడ నిలిచిపోవమే కాక ఇండ్లలోకి నీళ్లు చేరుతున్నాయన్నారు. వర్ష ప్రభావంతో ఇండ్లు కూలిన వారికి ఆర్థిక సహాయం కింద 3 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇచ్చింది లేదు సచ్చింది లేదని ఆగ్రహించారు.అంతే కాకుండా దళిత బంధు పథకం తనతో తిరిగిన దళిత అనుచరులకు తప్పు ఏ ఒక్క అర్హులైన దలితులకు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. ఎన్నికలప్పుడే ఈ దళిత బస్తి గుర్తుకు వస్తుందాని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మా పనులను తక్షణమే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వారి ఇంటిని ముట్టడిస్తామని బస్తీ వాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామక్రిష్ణ, జీవన్, భరత్,యాదగిరి,క్రాంతి నవీన్,శివ, కల్కి,అనిత,కరుణశ్రీ,, కనకమ్మ, సరిత, మౌనిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

# సీఎం సంచార జాతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..

**సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్**



**ప్రజావినికిడి, (ముషిరాబాద్) :** ముఖ్య మంత్రి అనుమల రెవంత్ రెడ్డి సంచార జాతులకు ఇచ్చిన ఎన్నికల మెనీఫెస్టోలో ప్రకారం ప్రకటించిన హామీలను వెంటనే నెరవేర్చాలని సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆదివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కమిటీ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సంచార జాతులకు ఐదు శాతం రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో చోటు కల్పిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. నేటికీ అది కాంగ్రెస్ పరిపాలనా వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు కాలేదని ద్వజ మెత్తారు. అంతే కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు పరుచాలని రాష్ట్ర అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం అడ్వకేట్ అబ్బు లింగం, ముగ్గు వీరయ్యలకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వై.వెంకటనారాయణ, వైస్ చైర్మన్ సామన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నెల నాగరాజు, యూత్ రాష్ట్ర అధ్యక్షులు బండారి యువరాజ్,మహిళా అధ్యక్షురాలు దేవేందర్ సావిత్రి, కోట అనిత, కోనేరు శ్రీనివాస్, పొన్నాల కుమార్, శ్యామల,కాసాని యాదగిరి,శ్రీనివాస్, కర్నే సురేందర్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి ఎమ్మెల్సీ సారయ్య!



**ప్రజావినికిడి,**రంగంపేట(వరంగల్),: వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన భారాస ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హస్తం గూటికి చేరడం దాదాపు ఖాయమైంది. ఆయనతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మరో ఇద్దరు ఎమ్మెల్సీలు సైతం కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిసింది.శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ సారయ్యతో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కొంతసేపు ఏకాంతంగా మాట్లాడారు. సారయ్యతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీల చేరికలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిసింది. రెండు నెలల క్రితమే సారయ్య కాంగ్రెస్‌లో చేరుతారని భావించారు. అయితే ఆయనతో పాటు ఒకేసారి 10 మంది భారాస ఎమ్మెల్సీలను చేర్చుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై సారయ్యను సంప్రదించగా.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డితో చర్చించి ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నేరన్యాయంలో నవశకం

నేటి నుంచి భారత నేర న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం. బ్రిటీష్ కాలం నుంచి అమల్లో ఉన్న ఇండియన్ పీనల్ కోడ్(ఐపిసి), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(సిఆర్‌పిసి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(ఐఇఎ) ఈ మూడు చట్టాలకు చెల్లుచీటి పలికినట్లే. నేటి నుంచి (జులై 1) వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష అధినియం అమల్లోకి వచ్చాయి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నూతన చట్టాలకు పురుడుపోసి అమల్లోకి తెస్తోంది. ఈ నూతన చట్టాల అమలుకు యావత్ దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పోలీస్ యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా మున్ముందు జరగబోయే నేర న్యాయ విచారణలో నూతన చట్టాలు ఇతోధికంగా సాయ పడుతాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. బాధితులకు సత్వర న్యాయం చేకూరుతుందని విశ్వాసం ప్రకటించింది.



**:ప్రజావినికిడి,హైదరాబాద్:**

దేశంలో జులై 1 నుంచి మూడు కొత్త న్యాయచట్టాలు అమలు లోకి వస్తున్నాయి. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్న ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయసంహిత (బీఎన్‌ఎస్), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పిసి), స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ ఎస్ఎస్ ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఏ ) స్థానంలో భారతీయ సాక్ష అధినియం (బీఎస్ఏ ) రాబోతున్న విషయం తెలిసిందే. అయితే వీటిపై ఒకవై పు నిరసనలు వ్యక్తమవుతుండగా, మరోవైపు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం స న్నద్ధమైంది. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహిం చారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాం కేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేం దుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

కొత్త చట్టాల ప్రకారం..

%శ్రీ% బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనను ఫిర్యాదు చేయవచ్చు. దీంతో వేగవంతంగా చర్యలు తీ సుకొనే వెసులుబాటు పోలీసులకు లభిస్తుంది.

%శ్రీ% జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీస్‌స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ స్టేషన్‌లోనైనా ఫిర్యాదు చేయొచ్చు.

ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలి.

%శ్రీ% అరెస్ట్ సందర్భాలలో బాధితుడు సన్నిహితులు, బంధువులకు తన పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా బాధితుడు తక్షణ సహాయం పొంద డానికి వీలవుతుంది.

%శ్రీ% రెడుస్ట్‌ల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌తోపాటు జిల్లా ప్రధాన కేంద్రా ల్లోనూ బహిరంగంగా ప్రదర్శిస్తారు. తద్వారా అరెస్ట్‌కు సంబంధించిన ముఖ్య మైన సమాచారాన్ని బాధితుల కుటుంబీకులు, స్నేహితులు తేలికగా తెలుసు కునే వీలుంటుంది.

%శ్రీ% హేయమైన నేరాల్లో ఇకనుంచి ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరి. ఏడేళ్లకు పైగా ఔెడున్సిక్ నిపుణులు సంఘటన స్థలాని కి వెళ్లి ఆధారాలు సేకరిస్తారు. ఆ సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరి. దీంతో దర్యాప్తులో నాణ్యత, విశ్వసనీయత పెరుగుతుందని చెబుతున్నారు.

%శ్రీ% మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పరిష్కారానికి కొత్త చట్టాల్లో అధిక ప్రాధాన్యమిచ్చారు. ఈ నేరాల్లో దర్యాప్తు రెండు నెలల్లో పూర్తి కావాలి. అంతే కాదు బాధిత మహిళలు , చిన్నారులకు ఉచిత ప్రాథమిక చికిత్స , వైద్య చికిత్స కు కొత్త చట్టాలు హామీ ఇస్తున్నాయి.

%శ్రీ% ఇక సమన్లు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపించవచ్చు.

%శ్రీ% మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షం లో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి.

%శ్రీ% బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చు.

%శ్రీ% కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యా యం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయి దాలు మాత్రమే మంజూరు చేస్తాయి.

%శ్రీ% సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలి.

%శ్రీ% అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో , వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాలి.

%శ్రీ% మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతోపాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సా యం పొందవచ్చు.

%శ్రీ% స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవ చేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి.

%శ్రీ% ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న ఆస్తులనూ పోలీసులు జప్తు చేసే అధికారం ఉంటుంది.

%శ్రీ% సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థా యిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్రపరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అ న్ని పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు. డిజి లాకర్‌ను ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం (ఐసీ జేఎస్)కు అనుసంధానం చేస్తారు. పోలీస్‌లు, న్యాయవాదులు, న్యాయమూర్తు లు అవసరమైనప్పుడు సాక్షాలను పరిశీలించుకోవచ్చు. దీని వల్ల ఆధారాలు మాయం చేయడం సాధ్యం కాదు.

## సందిగ్ధ అంశాలు

ఈ చట్టాల అమలులో కొన్ని సరళమయ్యే అంశాలు ఉన్నప్పటికీ సందిగ్గం అయ్యే అంశాలు కొన్ని ఉన్నాయి. ఏవైనా నేరాలు కొత్త చట్టం అమలు లోకి రావడానికి ముందు , అంటే 2024 జూన్ 30కి ముందు మొదలై, అమలు లోకి వచ్చిన తరువాత అంటే 2024 జులై 1 తరువాత కూడా కొనసాగుతుంటే బహుళ నేరాలకు పాల్పడిన వ్యక్తులపై చివరి కేసు నమోదైన తేదీనే పరిగణన లోకి తీసుకోవాలి. 2024 జూన్ 30 లోపు నేరం జరిగి, జులై 1 తర్వాత అది బయటపడితే, నేరం జరిగిన సమయమే ప్రామాణికం. అంటే పాతచట్టం ప్రకా రమే కేసు నమోదు చేయాలి. దర్యాప్తు అధికారులు , న్యాయవాదులు, న్యాయ స్థానాలను గందరగోళానికి గురిచేసే విషయమిది. పాత చట్టాల కింద నమో దైన కొన్ని కేసులు నెలల తరబడి దర్యాప్తు, కొన్నేళ్ల పాటు విచారణ జరిగే అవకాశం ఉంది.


దీంతో దర్యాప్తు అధికారులు పాత, కొత్త చట్టాలపై సమగ్ర అవగాహనతో ఉండాలి. రెండు రకాల కేసులు కలిపి దర్యాప్తు, న్యాయ విచార ణ జరిపేటప్పుడు, సంక్లిష్టత ఎదురయ్యే అవకాశం ఉంది. పోలీస్ కంప్యూటర్ వ్యవస్థలో జులై 1 నుంచి కొత్త చట్టాలకు అనుగుణంగా మార్పులు చేసినందున , పాత కేసుల దర్యాప్తులో సమస్యలు తప్పక పోవచ్చని సిబ్బంది చెబుతు న్నారు. చాలా రాష్ట్రాలో సీసీటీఎస్ఎస, ఐసీజెఎస్ పూర్తి కాలేదు. ఇటువంటి చోట పరిస్థితి ఏమిటన్నది స్పష్టత లేదు. దర్యాప్తు అధికారులు తమకు కావలసినప్పుడు పాత పత్రాలు, సాక్షాల వంటివి డిజి లాకర్ ద్వారా ఎలా చూసుకోవాలన్న అంశం లోనూ స్పష్టత లేదు. చిన్నచిన్న నేరాలకు సామాజిక సేవలు చేయించడం వంటి శిక్షలు విధించవచ్చు. కానీ ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు

# రూ.125 కోట్లు..

## ఛాంపియన్లకు భారీ నజరానా ప్రకటించిన బీసీసీఐ

పదిహేడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ సాధించడంతో దేశం ఉప్పొంగింది. సంబరాలు మిన్నంటాయి. అసాధారణ ప్రదర్శనతో కప్పు గెలిచిన రోహిత్‌సేనకు ఐసీసీ అందించిన ప్రైజ్‌మనీతో పాటు బీసీసీఐ నుంచి కూడా భారీ నజరానా అందనుంది.భారత జట్టుకు బీసీసీఐ ఆదివారం రూ.125 కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది. "టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమ్ఇండియాకు రూ.125 కోట్ల నగదు బహుమతిని ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నా. టోర్నీ ఆసాంతం జట్టు అసాధారణ ప్రతిభ, పట్టుదల, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించింది. ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయ సిబ్బందికి అభినందనలు" అని బీసీసీఐ కార్యదర్శి జై షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ఫోన్లో రోహిత్, కోహ్లీ, ద్రవిడ్‌తో మోదీ సంభాషణ



కప్ గెలిచిన భారత జట్టుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. రాజకీయ, సినీ, క్రీడా రంగాలకు చెందిన వారు టీమిండియా ప్రదర్శనను కొనియాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారు.అయితే, ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం స్వయంగా ఫోన్ చేసి భారత జట్టు సభ్యులతో విజయానందాన్ని పంచుకొన్నారు. రోహిత్ శర్మ కెప్టెన్సీతోపాటు అతడి అద్భుత కెరీర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా ఫైనల్ మ్యాచ్‌లో కోహ్లీ ఆడిన తీరును కొనియాడారు. ఆఖరి ఓవర్ వేసిన హార్దిక్ పాండ్యాను, అద్భుత క్యాచ్ అందుకున్న సూర్యకుమార్‌ను, ఆపద్బాంధవుడిగా జట్టును ఆదుకొన్న బుమ్రాను మోదీ అభినందించారు. టీమిండియాకు ఎనలేని సేవలందించిన కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'భారత జట్టుతో మాట్లాడి వారి స్ఫూర్తిదాయక విజయాన్ని అభినందించా. టోర్నీ అంతటా అద్భుత ప్రదర్శన కనబర్చారు. జట్టులోని ప్రతి ఆటగాడి నిబద్ధత ప్రేరణ కలిగించింద'ని ఎక్స్‌లో మోదీ పోస్టు చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా భారత జట్టుకు శు భాకాంక్షలు తెలిపారు.



## జాతిరత్నాలు దర్శకుడికి ఏమైంది

మూడేళ్ళ క్రితం 2021 జాతిరత్నాలుతో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు కెవి అనుదీప్ పేరు మాములుగా మారుమ్రోగలేదు. స్టార్ క్యాస్టింగ్ లేకుండా ముగ్గురు టాలెంటెడ్ ఆర్టిస్టులతో అతను పండించిన నవ్వులు బాక్సాఫీస్ దగ్గర కోట్లలో కనక వర్షం కురిపించింది. డెబ్యూ మూవీ పిట్టగోడను మర్చిపోయి అందరూ ఇదే అతని తొలి సినిమా అనేంతగా పాపులారిటీ వచ్చింది. తర్వాత తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్ నుంచి పిలుపు రావడం, ప్రిన్స్ తెరకెక్కించడం జరిగిపోయాయి. అది ఫ్లాప్ కావడం అనుదీప్ మీద గట్టి ప్రభావమే చూపించింది. ఇదంతా జరిగి రెండు సంవత్సరాలు దాటేసింది.ఈ మధ్య అనుదీప్ నటుడిగా ఎక్కువ కనిపిస్తున్నాడు. మ్యాడ్, కల్కి 2898 ఏడిలో ఆ దర్శకులు స్నేహితులు కావడంతో చిన్న క్యామియోలు చేశాడు. వీటికి ముందు వేరే దర్శకుడితో తన రచనలో ఫస్ట్ డే ఫస్ట్ షో రాసి పవన్ కళ్యాణ్ అభిమానులను టార్గెట్ చేసుకుంటే అదేమో సూపర్ ఫ్లాప్ అయిపోయి నిరాశ మిగిలించింది. ప్రస్తుతం అనుదీప్ ఏ హీరోకి కమిట్ కాలేదు. ముందు వెంకటేష్ తో ప్రయత్నించాడు. కుదరలేదు. స్టోరీ లైన్ నచ్చినా ఎందుకో ప్రాజెక్టు ముందుకెళ్ళలేదు. తర్వాత రవితేజ సానుకూలంగా విన్నాడు. ఇది సితార సంస్థలో ప్లాన్ చేశారు. అఫీషియల్ లాంచ్ జరగలేదు. చిరంజీవికి ఒక స్టోరీ రెడీ చేస్తే ఆయనకూ పాయింట్ నచ్చిందట కానీ గ్రీన్ సిగ్నల్ వచ్చే దాకా మెగాస్టార్ మూవీకి గ్యారెంటీ ఉండదు. ఇదంతా ప్రిన్స్ ఫలితం ప్రభావమా అంటే చెప్పలేం. అదేమీ మరీ బాలేని సినిమా కాదు.








## కల్కి 2898 ఏడీ మూవీపై రజనీకాంత్ ప్రశంసలు..! ఇండియన్ మూవీని మరో లెవల్‌కు తీసుకెళ్లారంటూ..!

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన చిత్రం కల్కి 2898 ఏడీ మూవీ. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నది. ఇప్పటికే ఈ మూవీని చూసిన పలువురు సెలబ్రిటీలు స్పందించారు. ఈ మూవీ భారత సినిమాను మరో మెట్టు ఎక్కించిందంటూ ప్రశంసిస్తున్నారు. తాజాగా సూపర్‌స్టార్ రజనీకాంత్ సైతం చిత్ర బృందంపై ప్రశంసలు కురిపించారు. కల్కి మూవీని చూశానని రజనీకాంత్ తెలిపారు. సినిమా ఎంతో అద్భుతంగా ఉందంటూ అభినందించారు. భారతీయ చిత్రాన్ని డైరెక్టర్ నాగ్ అశ్విన్ మరో స్థాయికి తీసుకెళ్లారంటూ ప్రశంసలు కురిపించారు. చిత్రం భారీ హిట్ సాధించినందుకు బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, హీరో ప్రభాస్, కమల్ హాసన్, హీరోయిన్ దీపికా పదుకొనేతో పాటు చిత్రబృందానికి రజనీ అభినందనలు తెలిపారు. అలాగే, సెకండ్ పార్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానన్నారు. ఇదిలా ఉండగా.. కల్కి 2898 ఏడీ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నది. ప్రీ బిజినెస్‌లో రాజమౌళి 'ఆర్ఆర్ఆర్' మూవీ రికార్డులు బద్దలుకొట్టింది. ఈ మూవీ తొలిరోజు దాదాపు రూ.191.9కోట్ల గ్రాస్ కలెక్షన్లను రాబట్టింది. వారాంతం కావడంతో రెండురోజులు కలెక్షన్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. కల్కి పార్ట్-2 ఉండబోతుందని మూవీ క్లైమాక్స్‌లో వెల్లడించారు. పార్ట్-1 ఈ రేంజ్‌లో ఉంటే.. పార్ట్-2 మరో రేంజ్‌లో ఉంటుందని అంచనా వేస్తున్నారు.




## ఓటిటి బాట పట్టిన సుమంత్ సినిమా

అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా ఇండస్ట్రీకి వచ్చిన సుమంత్ కెరీర్ ప్రారంభంలో చెప్పుకోదగ్గ మంచి సినిమాలే చేశాడు. డెబ్యూ మూవీ ప్రేమకథ ఫెయిలైనా సత్యం సూపర్ హిట్ తో పాటు గోదావరి విజయం మంచి అవకాశాలు తీసుకొచ్చింది. కమర్షియల్ గా ట్రై చేసిన గౌరీ, మహానంది లాంటివి సైతం థియేట్రికల్ రెవెన్యూలు తీసుకొచ్చాయి. ఆ తర్వాత వరస ఫ్లాపులు సుమంత్ ని పరిశ్రమకు దూరం చేశాయి. వైవాహిక జీవితంలో తలెత్తిన ఇబ్బందులు మరింత కృంగదీశాయి. దీంతో చాన్నాళ్ల పాటు నటనకు దూరంగా ఉండి 2017లో మళ్ళీ రావాతో సక్సెస్ అందుకుని తిరిగి ట్రాక్ లో పడ్డాడు. కట్ చేస్తే పరాజయాల పరంపర మళ్ళీ కొనసాగింది. సుబ్రమణ్యపురం కష్టం మీద గట్టెక్కగా ఇదం జగత్, కపటధారి డిజాస్టరయ్యాయి. ఎన్టీఆర్ బయోపిక్ లో వేసిన తాతయ్య పాత్ర పేరు తీసుకురాలేదు. సీతారామం, సార్ లో మంచి క్యారెక్టర్లు దక్కాయి. అనగనగా ఒక రౌడీ అనే మాస్ సినిమా ఒకటి తీశారు కానీ ఫస్ట్ లుక్ వదిలాక దాని పరిస్థితి ఏంటో దర్శక నిర్మాతలు చెప్పడమే మానేశారు. ఇదిలా ఉండగా సుమంత్ మరో కొత్త మూవీ అహం రీబూట్ థియేటర్ రిలీజ్ వద్దనుకుని ఓటిటి బాట పట్టింది. ఆహాలో జూన్ 30 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్టు ట్రైలర్ తో పాటు అధికారిక అప్డేట్ వచ్చేసింది. మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా సుమంత్ లాంటి హీరోలు నటులకు డిజిటల్ రిలీజులే కరెక్ట్. జనాలు థియేటర్ కు రావాలంటే బలమైన కారణాలు, కంటెంట్ డిమాండ్ చేస్తున్నారు. అంతే తప్ప తెలుసు కదాని టికెట్లు కొనే పరిస్థితి లేదు.



## హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాలు

హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాలుమధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి డైరెక్టర్ సంపత్ నంది క్రియేట్ చేసిన హిట్ చిత్రం 'ఒదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్‌గా రూపొందిస్తున్న 'ఒదెల రైల్వే స్టేషన్-2 కోసం' కోసం తమన్నా చేతులు కలిపారు. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది, సీక్వెల్‌పై ఎగ్జైట్‌మెంట్‌ని పెంచింది. హై-బడ్జెట్, మల్టీ లాంగ్వేజ్ మూవీ ఇప్పుడు హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ షెడ్యూల్‌ని ప్రారంభించింది. సినిమాలోని కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. టాప్ క్లాస్ యాక్షన్ డైరెక్టర్స్‌తో కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా ఉంటాయి. ఇన్నోవేటీవ్ స్టంట్స్, బ్రీత్ టేకింగ్ సినిమాటోగ్రఫీ ఆడియెన్స్‌కి గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనున్నాయి. ఈ సన్నివేశాలు పెర్ఫెక్షన్, రియలిజంతో అద్భుతంగా చిత్రీకరించడానికి టీం అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఈ యాక్షన్-ప్యాక్డ్ మూమెంట్స్‌కి ప్రాణం పోసేందుకు ఎక్స్‌పర్ట్ స్టంట్ కోఆర్డినేషన్ టీం పని చేస్తోంది. ఆడియన్స్‌కు సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఈ సినిమా కోసం తమన్నా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఆకట్టుకునే కథాంశంతో ఇంటెన్స్ యాక్షన్‌ని బ్లెండ్ చేయగల ఎబిలిటీ ఉన్న దర్శకుడు సంపత్ నంది ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ని సూపర్ విజన్ చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613